

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 11 నవంబర్ 2023 | www.navatelangana.com

బీజేపీ డకౌట్.. కాంగ్రెస్ రనవుట్ తథ్యం
కేసీఆర్ సెంచరీ ఖాయం..

- ప్రతిపక్షాలపై మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- నర్సాపూర్‌లో సునితారెడ్డి నిమినేషన్ కార్యక్రమానికి హాజరు

8లో..



సెంటిమెంట్ ఇక్కడ... అభివృద్ధి అక్కడ

- బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదు
- ఎమ్మెల్యే వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ ఛార్జిషీట్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సీఎస్‌లో..



గజ్వేల్ @ 127

- అత్యల్పం నర్సాపూర్, సంగారెడ్డి
- 369 మంది అభ్యర్థులు.. 600 సెట్ల నామినేషన్లు
- 13న నామినేషన్ల పరిశీలన.. 15న ఉపసంహారణ
- గజ్వేల్‌లో ప్రభుత్వానికి నిరసనగా నామినేషన్ల దాఖలు

ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఘట్టం శుక్రవారం ముగిసింది. నామినేషన్ల స్వీకరణ గడువు ముగియడంతో అధికారులు నామినేషన్ పత్రాల పరిశీలనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంత మంది అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు దాఖలు చేశారనే వివరాల్ని అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి 369 మంది జాతీయ, ప్రాంతీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా 600 సెట్ల నామినేషన్లు ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. వీరిలో చాలా మంది ఒకటి నుంచి ఐదారు సెట్ల వరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్ పత్రాలను కూడా సమర్పించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



గజ్వేల్‌లో అత్యధికంగా 127 మంది నామినేషన్లు..

సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేశారు. 127 మంది అభ్యర్థులు 154 సెట్ల నామినేషన్లు వేశారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోనే కాదు రాష్ట్రంలోనే అత్యధిక మంది నామినేషన్లు వేసిన నియోజకవర్గంగా గజ్వేల్ నిలిచింది. బీఆర్ఎస్ నుంచి సీఎం కె. చంద్రశేఖర్‌రావు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే తూంకూంట నర్సారెడ్డి, బీజేపీ నుంచి ఈటెల రాజేందర్ పోటీ చేశారు. వీరితో పాటు స్వతంత్రులుగా ఇతర ప్రాంతీయ, జాతీయ పార్టీల నుంచి కూడా కొందరు అభ్యర్థులు

మిగతా 2లో



కలెక్టర్, ఎస్పీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రూపేష్‌ను సంయుక్త స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు శుక్రవారం కలిసి.. దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, దీపావళి పండుగను ఆనందోత్సవాలతో, సురక్షితంగా జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ అశోక్, డీఆర్ఓ నగేష్, స్కూల్ డైరెక్టర్ రితేష్ గౌడ్, తేజస్ గౌడ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో తీవ్ర ఉద్రిక్తత

నామినేషన్ వేయడానికి ఒకేసారి వచ్చిన కాటా, నీలం

ఇరు వర్గాల పోటాపోటీ నినాదాలు.. జాతీయ రహదారిపై బైటాయింపు

కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

నామినేష్లకు ఆఖరిరోజైన శుక్రవారం పటాన్‌చెరు ఆర్వో కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ తరపున కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తరపున చివరి వరకు ఆశించి భంగపడి బీఎస్పీ పార్టీ తరపున నీలం మధు ముదిరాజ్‌లు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకేసారి వచ్చారు. ఇరు వర్గాలకు చెందిన వారు భారీగా రావడంతో.. ఆర్వో కార్యాలయం ఎదుట ఉన్న జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అయింది. కాగా ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిని మించి ఒకరు నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపైనే బైటాయించారు. పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. కాగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆర్వో కేంద్రంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు బారికేడ్లతో వారిని అడ్డకున్నారు. అనంతరం ఇరువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసి వెళ్లిపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.



బీజేపీ ఆఫీస్‌పై దాడి

- టికెట్ ఇవ్వనందుకు దేశ్‌పాండే అనుచరుల ఆగ్రహం

2లో..

- ఇజ్జతిపోయింది సచ్చిపోతా..!
- నామినేషన్ వేసుకోమ్మని... వద్దన్న అధిష్టానం
- పులిమామిడి రాజుకు బీఫాం ఇచ్చిన కిషన్‌రెడ్డి
- సంగారెడ్డి బీజేపీలో టికెట్ల ముసలం

మైనంపల్లి వాణి నామినేషన్..?

- స్వతంత్ర అభ్యర్థిగా వేయడం వెనకాల మతలబేంటీ..?
- రోహిత్‌రావు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్
- కాంగ్రెస్ అభ్యర్థిని మారుస్తారా అనే చర్చ
- పరిశీలనలో కొట్టివేసే అవకాశాలేమైనా ఉన్నాయా..?

2లో..

కార్మిక వర్గ సంక్షేమమే సీపీఐ[ఎం] ధ్యేయం

- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్
- నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు ప్రచార జాతాలు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు



కార్మిక వర్గ సంక్షేమమే సీపీఐ(ఎం) ధ్యేయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ అన్నారు. పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా మల్లికార్జున్ పోటీ చేస్తుండడంతో.. శుక్రవారం ఐదు ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన పటా న్‌చెరు ప్రాంతంలో లక్షలాదిమంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. వారికి కనీస వేతనాల కోసం, వారి హక్కుల కోసం, సంక్షేమం కోసం పాలకవర్గ పార్టీలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కానీ కార్మిక వర్గ సంక్షేమమే ఏకైక ఎజెండాతో సీపీఐ(ఎం) పని చేస్తున్నదన్నారు. కాబట్టి ఆ పార్టీ అభ్యర్థిగా తనను అసెంబ్లీకి పంపిస్తే.. చట్టసభల్లోకి పటాన్‌చెరు ప్రాంతంలోని కార్మికవర్గం సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాటం చేసి కనీస వేతనాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజయ్య, సాయిలు, నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు యాదవ రెడ్డి, పాండురంగారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

గుమ్మడిదల : మండల కేంద్రం నుంచి ప్రారంభమైన సీపీఐ(ఎం) ప్రచారం రథం.. కొత్తపల్లి, నలవల్లి, కానుకుంట, అనంతారం తదితర గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా

వివరాలు 2లో

కార్మిక వర్గ సంక్షేమమే సీపీఐ(ఎం) ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)



మల్లేశం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండా పార్టీని నమ్ముకున్న ప్రజానీకానికి ఎప్పుడూ అన్యాయం జరగదన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. కాబట్టి ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడే ఎర్రజెండా అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, జగన్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు



తెలంగాణ పారిశ్రామిక రంగానికి నవశకం

- నాడు మూసివేతలు.. నేడు ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

సులభతర వాణిజ్య విధానం ప్రవేశపెట్టి తెలంగాణ పారిశ్రామిక రంగంలో నవశకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక రంగం నుంచి రాజకీ య జీవితాన్ని ప్రారంభించిన తాను ఇటు కార్మికులు అటు పరిశ్రమల యజమాన్యాల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరులో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకా రాలు అందిస్తున్నామన్నారు. టీఎస్ఐఐసీ ద్వారా చిన్న తరహా పరిశ్రమ యజమాన్యాలకు స్థలాలు అందించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. పారిశ్రామిక రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న బీఆర్ ఎస్‌కు అండదండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పరిశ్రమల సంఘం ప్రతినిధులు గోపాలరావు, ఆనందరెడ్డి, అమరేందర్ రెడ్డి, రాజేశ్వర్రెడ్డి, ఐలా అధ్యక్షులు రమేష్, మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బసిరెడ్డి చంద్ర శేకర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం



నవతెలంగాణ-న్యాల్‌కల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మండలంఓని రాజోల గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని.. మరోమారు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, మండల నాయకులు భాస్కర్, నరసింహ రెడ్డి వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, పాండురంగారావు పాటిల్, బస్వరాజ్ పాటిల్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జోగిపేటకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-మునిపల్లి



అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంటి క్రాంతి కిరణ్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా.. మండల నాయకులు పెద్ద ఎత్తున జోగిపే టకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్థానికుడు, ఆందోల్ ముద్దుబిడ్డ చంటి క్రాంతి కిరణ్ గత ఐదేండ్లుగా ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. కాబట్టి మరోమారు ఆయన తప్పక భారీ మెజార్టీతో గెలుపొందుతాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్ @127

(మొదటిపేజీ తరువాయి)

పోటీ చేశారు. వీరితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేసేందుకు కొందరు మల్లన్నసాగర్, హైదరాబాద్ ఇళ్ల స్థలాల నిర్వాసితులు కూడా నామినేషన్లు వేశారు. నామినేషన్ల పరిశీలన, ఉపంసహారణలో ఎంత మంది వైదొలుగుతారో..? అనేది ఈ నెల 15 తేలనుంది. అదే విధంగా రెండో స్థానంలో సిద్దిపేట నిలిచింది. ఈ నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులు 76 సెట్ల నామినేషన్లు వేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 37 మంది 51 సెట్ల నామినేషన్లు వేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్లు వేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 24 మంది అభ్యర్థులు 34 సెట్ల నామినేషన్లు, దుబ్బాకలో 22 మంది అభ్యర్థులు 38 సెట్లు, అందోల్ నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు 38 సెట్ల నామినేషన్లు వేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులు 52 సెట్లు, సంగారెడ్డిలో 16 మంది అభ్యర్థులు 51 సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే మెదక్ నియోజకవర్గంలో 18 మంది అభ్యర్థులు 29 సెట్ల నామినేషన్లు వేశారు. 11అసెంబ్లీ నియో జకవర్గాలకుగాను అత్యధికంగా గజ్వేల్‌లో 127 నామి నేషన్లు రాగా అత్యల్పంగా నర్సాపూర్‌లో 16, సంగారెడ్డిలోనూ 16మంది అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేశారు.

13 పరిశీలన 15న ఉపసంహారణ..

ఆయ నియోజకవర్గాల్లో దాఖలైన నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను ఈ నెల 13న పరిశీలించనున్నారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను నిబంధనావళి ప్రకారం ఉన్నాయా..? అన్ని కాలం నింపారా..? వాస్తవ వివరాల్ని నమోదు చేశారా..? అనే విషయాల్ని ఎన్నికట రిటర్నింగ్ అధికారులు, స్క్రూటినీ అధికారులు క్షుణంగా పరిశీలిస్తారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో పొందుపర్చిన వివరాలపై ఏమైనా అభ్యంతరాలుంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటారు. అభ్యర్థులు లేదంటే వారి తరపున ప్రతినిధులు నామినేషన్ల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుంది. సీరియల్ ప్రకారం ఒక్కో అభ్యర్థిని పిలిచి పత్రాలను పరిశీలన చేస్తారు. సక్రమంగా ఉన్న నామినేషన్లను ఓకే చేసి సరిగ్గా లేని వాటిని తిరష్కరిస్తారు. నామినేషన్లు తిరష్కరణకు గురైతే ఆ అభ్యర్థి పేరును పోటీ నుంచి తొలగిస్తారు. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ పత్రాలు, పార్టీ ఇచ్చిన బీఫా మ్స్ ఇవన్నీ సక్రమంగా ఉంటేనే అభ్యర్థి పోటీలో ఉంటారు.

బీజేపీ ఆఫీస్‌పై దాడి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



బీజేపీ ఆఫీస్‌పై ఆ పార్టీకి చెందిన వాళ్లే దాడి చేశారు. తమ నాయకుడికి టికెట్ ఇచ్చి రద్దు చేయడంతో ఆగ్రహం చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. కారాల్యయంపై ఉన్న జాతీయ, రాష్ట్ర నాయకుల ఫ్లెక్సీలు, కటౌట్లను చింపేశారు. రాళ్లు రువ్వారు. సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ విషయంలో అనేక మలుపు తిరిగింది. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే వర్సెస్ పులిమామిడి రాజు మధ్య టికెట్ కోసం పోటీ పట్టారు. పార్టీ అధిష్టానం మొదట పులి మామిడి రాజుకు టికెట్ ఇస్తున్నట్లు ప్రకటి ంచింది. దీంతో దేశ్‌పాండే పార్టీ అధిష్టానంతో సంప్రదిం పులు జరిపారు. బీఆర్ఎస్ నుంచి పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో మకాం వేసి ప్రయత్నాలు చేశారు. దీంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సంగారెడ్డి టికెట్‌ను దేశ్‌పా ండేకు ఇస్తున్నామని ఆయనకు చెప్పారు. శుక్రవారం నామి నేషన్ వేసుకోవాలని కూడా సూచించారు. బీఫాం తీసుకె ళ్లేందుకు దేశ్‌పాండే అనుచరుల్ని హైదరాబాద్‌లోనే ఉండా లని కూడా చెప్పారట. దీంతో దేశ్‌పాండే శుక్రవారం నామి నేషన్ చివరి రోజు కావడంతో అనుచరులతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. ఇంతలో అభ్యర్థి పేరు మార్పు చేసినట్లు సమాచారమిచ్చారు. బిఫామ్ పులిమా మిడి రాజుకే ఇస్తున్నట్లు చెప్పారు. దీంతో దేశ్‌పాండే తీవ్ర ఆవేదనకు గురయ్యారు. జెడ్పీ కార్యాలయం ముందే అనుచ రుల మధ్య ఆవేదన గురై కిషన్‌రెడ్డికి పోన్ చేసి మాట్లా డారు. పార్టీ కోసం ఇన్నాళ్లు సేవ చేస్తే నమ్మించి మోసం చేస్తారా అని ప్రశ్నించారు. పార్టీ కోసం పనిచేసిన తనను కాదని పార్టీ మారి వచ్చిన వ్యక్తికి ఎలా బిఫాం ఇస్తారని నిలదీశారు. నమ్మించి మోసం చేసినందుకు కిషన్‌రెడ్డి పేరు రాసి చచ్చి పోతానని హెచ్చరించారు. నామినేషన్ వేసుకోమ్మని చెప్పి తీరా అక్కడికి వెళ్లాక బీపాం మరోకరికి ఎలా ఇస్తారని, జనంలో నా ఇజ్జతి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అవమానం జరిగినందున తాను, తన కుటు ంబం ఆత్మ హత్య చేసుకుంటామని హెచ్చరించారు. కిషన్‌రెడ్డిలో పోన్‌లో మాట్లాడిని విషయాన్ని సోషల్ మీడియాలో వైరలగా మారాయి. దేశ్‌పాండేకు బీఫాం ఇవ్వకుండా పార్టీ నాయకులు మోసం చేశారనే ఆవేదనతో ఆయన అనుచరు లు పక్కనే ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయానికి చేరుకు న్నా రు. ద్రోహం చేసిన నాయకుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీ ఆఫీస్‌పైన ఉన్న జాతీయ నాయకులైన మోడీ, నడ్డా, అమిత్ షా రాష్ట్ర నాయకులైన కిషన్‌రెడ్డి, బండి సంజ య్, లక్ష్మణ్ ఇతర నాయకుల పోటోలున్న ఫెక్సీలను చింపేశా రు. మోసం చేసిన నాయకుల పోటోలో ఆఫీస్‌పై ఎందు కంటూ చింపేశారు. రాళ్లురువ్వి దాడి చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని బీజేపీ కార్యకర్తలు, నాయకులకు సర్ది చెప్పారు.





రైతు వ్యతిరేకులకు ఓటుతోనే బుద్ధి చెబుదాం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్.
- నిమ్జ్, ధరణి, భూ బాధితుల

ముఖ్య కార్యకర్తలతో సమావేశం

నవతెలంగాణ-జహీరాబాద్

రైతులను బెదిరించి వారి భూములను గుంజుకున్న రైతు వ్యతిరేకులకు ఓటు అనే ఆయుధంతోనే బుద్ధి చెబుదాం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ పిలుపునిచ్చారు. నిమ్జ్, ధరణి, భూ బాధి తుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాంచందర్ హాజరై మాట్లాడారు. నిమ్జ్ పేరుతో రైతులను బెదిరించి.. దొంగల్లెక్కన రాత్రి వేళల్లో సంతకాలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల పేదల అసైన్మెంట్ రైతులకు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. చట్టాలను ఉల్లంఘించి జి.ఓలతో మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా చెల్లించాల్సిన పరిహారాన్ని.. ఇష్టం వచ్చినట్టుగా చెల్లించి ప్రభుత్వ అధికారులే బ్రోకర్‌గా వ్యవహరించారని ఆరోపించారు. నియోజ కవర్గంలో అనేక ఏండ్ల నుంచి సాగు చేసుకుంటూ.. హక్కు పత్రాలు కలిగిన వాటికి సైతం కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకుండా, ఆన్లైన్లో నమోదు చేయకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కానీ ధరణి గురించి మాత్రం ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంట ందన్నారు. సారవంతమైన భూములను నిమ్జ్ కోసం ఇచ్చేది లేదన్నారు. నిమ్జ్ రైతు బాధితులు కలిసికట్టుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఆలోచిం చాలని.. రైతు వ్యతిరేకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్గోయి ముంగి, ముంగి తాండా, హద్నూర్, మామిడిగి, బిడేకన్న, మాచిరెడ్డిపల్లి, బుర్దిపాడ్, సత్వార్ తదితర గ్రామాలకు చెందిన రైతులు చంద్ర న్న, శంకర్, సంతోష్ కుమార్, జైపాల్ రెడ్డి, యేస య్య, గుండారెడ్డి, గోపాల్, గాల్‌రెడ్డి, రాములు, బాలరాజ్, మారుతి, నర్సిములు, యేసయ్య, జెమినీ భాయ్, తారా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి వాణి నామినేషన్..?

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయప్రతినిధి

మెదక్ కాంగ్రెస్‌లో కొత్త ట్విస్ట్ మొదలైంది. మైనంపల్లి కుటుంబం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ చేరడం, తండ్రీ కొడుకులిద్దరూ టికెట్ తెచ్చుకోవడం, నామినేషన్లు వేయడం అంతా చకా చకా జరిపోయింది. తాజాగా అదే కుటుంబం నుంచి మైనంపల్లి వాణి సైతం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో అనేక కోణాల్లో చర్చ జరుగుతోంది. మెదక్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్‌రావు ఇప్పటికే నామినేషన్ వేశారు. మళ్లీ అదే నియోజకవర్గం నుంచి మైనంపల్లి వాణి స్వతంత్ర అభ్యర్థిగా చివరి రోజు నామినేషన్ వేయడం వెనకాల ఏదో మతలబు ఉందనే చర్చ నడుస్తోంది. మైనంపల్లి హనుమంతారావు ఇప్పటికే మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆయన కొడుకు రోహిత్‌రావు కూడా మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వీరిద్దరికీ కాంగ్రెస్ అధిష్టానం మొదటి జాబితాలోనే అభ్యర్థులుగా ప్రకటించింది. కాంగ్రెస్ శ్రేణులు, మైనంపల్లి అభిమానులతో ప్రచారాలు కూడా చేస్తున్నారు. మెదక్‌లో మైనంపల్లి రోహిత్ నియోజకవర్గమంతటా ప్రచారం చేస్తున్నారు. ఆయనకే కాంగ్రెస్ బిఫాం కూడా ఇచ్చారు. ఇంతలో ఏం జరిగిందో ఏమో కానీ..! శుక్రవారం నామినేషన్ చివరి రోజున మైనంపల్లి హనుమంతారావు సతీమణి మైనంపల్లి



వాణి రంగంలోకి దిగి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దీంతో నియోజకవర్గమంతటా ఇదే చర్చ నడుస్తోంది. కొడుకు రోహిత్ పార్టీ నుంచి నామినేషన్ వేయగా తల్లి స్వతంత్ర అభ్యర్థిగా ఎందుకు నామినేషన్ వేసినట్లు అనే చర్చ నడుస్తోంది. ఒక వేళ డమ్మి అభ్యర్థిగా నామినేషన్ వేయాల్సి వస్తే కాంగ్రెస్ పార్టీ తరపున వేయాల్సి ఉండగా స్వతంత్ర అభ్యర్థిగా ఎందుకెశారనేది చూడాలి. ఒక వేళ అభ్యర్థి మార్పు ఏమైనా జరుగుతుందా..? లేక నామినేషన్ పత్రాల పరిశీలనలో ఏమైన తప్పుడు వివరాలుంటే తిరష్కరణకు గురయ్యే ఛాన్స్ ఉందా..? లేక ప్రత్యర్థి పార్టీని కన్‌ఫ్యూజ్‌లోకి నెట్టేందుకు మైండ్ గేమా..? ఇలాంటి చర్చలు నియోజకవర్గంలో సాగుతున్నాయి.

అబద్ధాల ప్రచారం మానుకోవాలి

మెదక్‌లోనే 18 కార్యాలయాలు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లబ్దిపొందేదుకు మెదక్ నుంచి కార్యాలయాలు సిద్దిపేటకు తరలిపోయాయని అబద్ధ ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మెదక్ మునిసిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మెదక్ నుంచి 18 కార్యాలయాలు తరలిపోయాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం బిఆర్ ఎస్ నాయకులు కార్యాలయాలు తరలిపోలేదని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు కళ్ళు ఉంటే మెదక్ పట్టణంలో 18 కార్యాలయాలు వెళ్లి చూడాలన్నారు. పట్టణంలో కార్యాలయాలు వివరాలు కరపత్రంలో పొందుపరచినట్లు చెప్పారు. మెదక్ ప్రజలు అమాయకులు కాదని, కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధ ప్రచారాలు నమ్మరని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రాధాన్య తనివ్వడంతో ప్రజలందరూ తమ పార్టీ వైపే ఉన్నారన్నారు. ఓటమి పాలు అవుతామని నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అబద్ధం ప్రచారానికి తెర లేపిందని చెప్పారు. మెదక్ నుంచి కార్యాలయాలు తరలి పోలేదని ఈ అంశంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

కేసీఆర్ మాటలు మళ్లీ నమ్మి మోసపోవద్దు

బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్



నవతెలంగాణ-నర్సాపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నీ మాటలకు చేతలకు పొంతన లేకుండా మాట్లాడుతున్నావని త్వరలో బిఆర్ఎస్ పార్టీని అంతమొందిస్తామని బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రగొల్ల మురళీధర్ యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఓటుతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. బీజేపీకి ఓట్లే లేవంటున్న రాహుల్ గాంధీ దుబ్బాకలో ఎవరు ఓడిపోయారో గమనించాలన్నారు. బీజేపీకి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. ప్రజలు కలిసికట్టుగా వచ్చి త్వరలో జరిగే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గ గడ్డపై కాషాయం జెండా ఎగర వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రగొల్ల మురళీధర్ యాదవ్, నాయకులు రాజేందర్, బుచ్చేష్ యాదవ్, చిన్న రమేష్ గౌడ్, పెద్ద రమేష్ గౌడ్, యాదగిరి, లతా రమేష్ యాదవ్, సంఘసాని సురేష్, శ్రీనివాస్ గుప్తా, బాల్రెడ్డి గుండం శంకర్, బాల్రాజ్, ఆంజనేయులు గౌడ్, ప్రేమ్ కుమార్ యాదవ్, ఖదీర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులందరూ ప్రభాకర్ రెడ్డి వైపే

ముదిరాజుల సంఘం ఇన్చార్జి నాగేష్



నవతెలంగాణ-చేగుంట

ముదిరాజులంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, కొత్త ప్రభాకర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, మెదక్, సిద్దిపేట బీఆర్ఎస్ ముదిరాజ్ సంఘం ఇంచార్జ్ ఎం.నగేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంట లోని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ ముదిరాజ్ ఇన్చార్జి జి నగేష్, బిఆర్ఎస్ ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మిరుదొడ్డి రాధాకృష్ణలు హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీతో ముదిరాజులకు సరియైన న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ముదిరాజులు ప్రభుత్వం ద్వారా వస్తున్న అన్ని రకాల లబ్ధి పొందుతున్నారన్నారు. చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మండల రైతు బంధు జింక శ్రీనివాస్, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, డైరెక్టర్ గూళ్ళ సిద్ధరాములు, రుక్మాపూర్ ఎంపిటిసి గాండ్ల లతానందం, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కాశిపోయిన భాస్కర్, బోనాల బిక్షపతి, బోనగిరి నర్సింలు ,బిక్షపతి, పిల్లి దుర్గయ్య, రమేష్, మేకల మోహన్ ,పొలపల్లి సిద్ధిరాములు, నరసింహులు, బోండ్ల నర్సింహులు, తిగుల సిద్ధ రాములు, ముప్పిడి రాములు, శంభుని బాలరాజు, మేకల స్వామి , పుల్ల పోయిన రవి, గణేష్, మురడి బిక్షపతి, మామిండ్ల బాలయ్య ,మొగిలి నర్సింలు, పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి నామినేషన్‌కు భారీ జన సమీకరణ



నవతెలంగాణ- కౌడిపల్లి

నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మురళి యాదవ్ నామినేషన్ సందర్భంగా కౌడిపల్లి మండలం నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఇందులో భాగంగా కౌడిపల్లి మండలం రాజిపేట్ గ్రామ బీజేపీ అధ్యక్షుడు బాంచ నాగభూషణం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. నామినేషన్‌కు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. ఈ కార్యక్రమంలో మంతరి శంకరయ్య లక్ష్మయ్య, ఎల్లా గౌడ్, తదితరులున్నారు.

రైల్వే మంజూరులో ఎమ్మెల్యే పద్మ పాత్ర శూన్యం

ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోలేవనేది భూటకపు ప్రచారం
కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు



నవతెలంగాణ-మెదక్

మెదక్ రైల్వేలైన్ మంజూరు విషయంలో ఎమ్మెల్యే పద్మ పాత్ర శూన్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్ రావు లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మెదక్ రైల్వేలైన్ విషయంలో ఎమ్మెల్యే పద్మ క్రియాశీల పాత్ర పోషించిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పుతున్న తీరు విడ్డూరంగా ఉందన్నారు. మెదక్ రైల్వేలైన్ కోసం ఏనాడు ఉద్యమం చేసిన చరిత్ర పద్మారెడ్డికి లేదన్నారు. ఆ నాటి దివంగత ఎంపి ఆలే నరేంద్ర చొరవతో మెదక్‌కు రైల్వేలైన్ మంజూరు కాగా, రైల్వేలైన్ పూర్తిగా చేయించిన ఘనత విజయశాంతికి దక్కిందన్నారు. ఆనాడు రైల్వేలైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు వెళ్ళవద్దని ఆదేశాలు జారీ చేసిన ఘనత పద్మకు దక్కిందని ఎద్దేవ చేశారు. కరపత్రాలతో ప్రజలు నమ్మేస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. తప్పుడు ఆరోపణలు ఉన్న కరపత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మకు ఓట్లు వేసి గెలిపించాలని చూస్తున్న విజ్ఞప్తులను నియోజకవర్గ ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. ఓటమి భయంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలకు తెరలేపారని, కరపత్రాల ద్వారా మెదక్ నియోజకవర్గ ప్రజలను మరొక్కసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలోకి రానివ్వకుండా పార్టీ కార్యాలయంలో దేవేందర్ రెడ్డిని ఎందుకు బందించారని ఆరోపించారు. టిక్కెట్లు అమ్ముకుంటున్న పార్టీలంటూ దుష్ప్రచారం చేస్తున్న విషయం పక్కన పెడితే, బీఆర్ఎస్ పార్టీలో పైసలు తీసుకోని పక్కన నిలబడిన నాయకులు లేరా అని ప్రశ్నించారు. ఎంపి, జడ్పీటీసి పదవులు, డబ్బులు ఇస్తామని పక్క పార్టీల నాయకులను కొంటున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. స్వచ్ఛందంగా వేలాదిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్ లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయం గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థిగా డా. మైనంపల్లి రోహిత్ రావ్ తరుపున మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రపోసల్‌గా న్యాయవాది జీవన్ రావుతో పాటు చిన్నశంకరంపేట సర్పంచ్ కొలుకూరి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్, మున్నా, నరేశ్ లు కలిసి మూడవ నామినేషన్ దాఖలుచేయగా, నాల్గవ నామినేషన్ ప్రపోసల్ గా మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్ తో కౌన్సిలర్ మమతా ప్రవీణ్ గౌడ్, ఆవారి శేఖర్, మాజీ కౌన్సిలర్ బట్టి సులోచన, రామాయంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రాంచందర్ గౌడ్ లు నాల్గవ సెట్ ను దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన మైనంపల్లి వాణి

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల్లో మల్కాజిగిరి శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు సతీమణి మైనంపల్లి వాణి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్‌గా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ ఆవారి శేఖర్, మమత ప్రవీణ్ గౌడ్, చల్లా నరేందర్, తిమ్మన్నగారి అనిల్ కుమార్ లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ గప్పుడెట్లుండే, ఇప్పుడెట్లుంది



ఎన్నికల ప్రచారంలో పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

పదేళ్ల కిందట తెలంగాణ ఎట్లుండే .. ఇప్పుడెట్లుందనే నినాదంతో మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారంలో ముందుకెళు న్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 20, 21, 22, 23 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మా దేవేందర్ రెడ్డి గల్లీ గల్లీలు తిరిగి ఇంటింటి ప్రచారం చేశారు. పట్టణంలోని ఆయా హెూటళ్ళలో పూరిలు వేస్తూ.. కుట్టు మిషన్లు కుడుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పట్టణంలో గప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లయిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం పల్లెలను తలపించే రోడ్లు, రోడ్లపై ప్రవహించే మురుగునీరు, అడుగు తీసి అడుగేస్తే తీయలేని అంతర్గత రోడ్లతో ఇబ్బందికర పరిస్థితి ఉండేదని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచిన తర్వాత మెదక్ అభివృద్ధి వైపు అడుగులు వేయడం ప్రారంభించిందన్నారు. రెండోసారి గెలిచిన తర్వాత మహానగరాలకు సరి సమానంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మెదక్ పట్టణంలోని అంతర్గత రహదారులు సీసీ రోడ్లుగా మారాయన్నారు. మురుగు కాలువల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. ప్రధాన రహదారి విస్తరణతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ డివైడర్ మధ్యలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారన్నారు. 10 ఏళ్ల క్రితం మెదక్ ఏ స్థితిలో ఉందో, ప్రస్తుతం ఏవిధంగా అభివృద్ధి చెందిందో గుర్తించి తనకు ఓటేయాలని కోరారు. తనను గెలిపిస్తే మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, నిర్మల, చందన సుమన్, కృష్ణారెడ్డి నాయకులు చంద్రకళ, రాగి అశోక్, కృష్ణ, మధుసూదన్ రావు, ప్రభు రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సైలెంట్ ఓటుతోనే కాంగ్రెస్ విజయం



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి

రాష్ట్రంలో సైలెంట్ ఓటుతోనే కాంగ్రెస్ విజయం సాధ్యమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. మండలం కొట్టాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నరహరి మాజీ తుంకి దేవాలయ డైరెక్టర్ ఉమారాణి, బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడితో పాటు గ్రామానికి చెందిన 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా కొట్టాల గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో గ్రామాలన్నీ సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయని వాటిని నిర్మూలించడానికి ప్రజలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. శుక్రవారం కొట్టాల గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరడంపై బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి



చెప్పినట్లు అయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకురలు చిలుముల సుహాసిని రెడ్డి, చిలిపి చెడు మాజీ జడ్పిటిసి శేష సాయి రెడ్డి, కృష్ణ గౌడ్, ఎస్సీ అధ్యక్షులు కొండపురం రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పరంలాల్, కిషన్ గౌడ్, మాణిక్య రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం చాముండేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించిన ఆయన చిట్కుల్ బంజారా తండా, బద్రియ తండా, గౌతాపూర్, గాన్య తండా, చండూర్, చిలిపిచెడు, ఫైజాబాద్, జగ్గంపేట తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు లబ్ధి పొందలేదని, రాజకీయ నాయకులే లబ్ధి పొందారన్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇస్తే నర్సాపూర్ అభివృద్ధి ఏంటో చూపిస్తామన్నారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వని దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ రావాలి తెలంగాణ మారాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండరి , తారా విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హాంసి బాయ్, విఠల్ రెడ్డి, రెడ్యా ,నాయకులు పాల్గొన్నారు.

సునితారెడ్డి నామినేషన్‌కు భారీగా జన సమీకరణ



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునితారెడ్డి నామినేషన్‌కు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ జన సమీకరణతో తరలివెళ్లారు. రంగంపేట, పైతర, కోనాపూర్, తుక్కాపూర్, సంగాయిపేట, మాందాపూర్, యెనగండ్ల, గ్రామాలతోపాటు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరి శంకర్ గుప్త మాట్లాడుతూ మండలం నుంచి పది బస్సులు, 120 ఆటోలు, 100 కార్లలో 5000 మంది నామినేషన్ కు వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘాల సంతోష్, రంగంపేట సర్పంచ్ బండి సుజాత రమేష్, తుక్కాపూర్ సర్పంచ్ మాదవి శ్రీశైలం, ఎంపీటీసీలు మాదవి రాజాగౌడ్, ఆరట్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ యూత్ నాయకులు రవితేజ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ దొడ్ల ఆంజనేయులు, లింగంపల్లి మల్లేశం, బందంమొల్ల మల్లేశం, జంగిటి పోచయ్య, గోవర్ధన్ రెడ్డి, నెల్లి రాజు, తలారి దుర్గేష్, ఆరె రవీందర్, వెంకట్ రెడ్డి, సాజిద్ ఖాన్, శేఖర్ గౌడ్, యాద గౌడ్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్, మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, ముత్యం ప్రవీణ్ కుమార్, వేమారెడ్డి, డిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజిని వెంకట్ గౌడ్, సర్పంచులు వీరారెడ్డి, బొబ్బిలి ఇందిర, రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి
శనివారం 11.11.2023 5

గిరిజన బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకావత్ రమేష్ నాయక్



నవతెలంగాణ-నర్సాపూర్

గిరిజన బిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం రమేష్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో సుమారు గిరిజన ఓట్లు 56 వేల వరకు ఉంటాయన్నారు. గిరిజనుల, తన అభిమానుల కోరిక మేరకు తను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తనకు మద్దతుగా నిలిచి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ నాయక్, శీను నాయక్, అంబర్ సింగ్, రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

36వ వార్డులో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి హరీశ్ రావుకు 11.5 లక్షల మెజార్టీ రావడం ఖాయమని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. శుక్రవారం 36వ వార్డులో హరిశ్ రావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావన్నారు. అందుకు మంత్రి చేసిన అభివృద్ధియేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందన్నారు. ప్రజలు కృతజ్ఞతాభావంతో మంత్రికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ప్రతిపక్షాలు ఏం చేశాయని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ప్రజలందరూ మంత్రికి ఓటు వేసి మరోసారి రాష్ట్రంలో అత్యధిక మెజార్టీని అందిస్తారన్నారు. ఈ ప్రచారంలో నాయకులు దరిపల్లి శ్రీనివాస్, మణిదీప్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌కు కదిలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా తూంకుంట నర్సారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. నర్సారెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మర్కుక్ నుంచి గజ్వేల్ వరకు బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం, తుప్పతి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు, గుర్రాల నర్సింలు, వనం అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం మగ్దుం హలి సూచించారు. శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని తుక్కాపూర్, గోవర్ధనగిరి, వరదరాజుపల్లి, ఘనపూర్, ఎల్.బంజేరుపల్లి, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నాను. రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కల్లాలవద్ద ధాన్యాన్ని అర బెట్టి, శుద్ధి చేసిన తరువాత కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ దేవదాస్, శ్రీనివాస్, వరలక్ష్మి, రజిని, పంచాయితీ కార్యదర్శులు, వెలుగు సిఎలు, మహిళ సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు సామాగ్రి అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల, శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్‌జీఐటీ, ఎంజీఐటీ, కెఎంఐటీ కి చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో రూ.4.88,946ల విలువ గల సామాగ్రిని అందజేశారు. పాఠశాలకు స్టోర్స్ మెటీరియల్, సైన్స్ ఎక్యూప్మెంట్, టాయిలెట్స్ నిర్మించడం తదితర అభివృద్ధి పనులకు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను గుర్తించి స్ట్రీట్ కాస్ ఆర్గనైజేషన్ విద్యార్థులు పరిష్కరించడం పట్ల గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణారెడ్డి, స్ట్రీట్ కాస్ ఆర్గనైజేషన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

దుబ్బాకలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం



నవతెలంగాణ -దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా దుబ్బాకలో బీఆర్ఎస్ శ్రేణులు వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు సరికొత్తగా కారు బొమ్మతో పోలి ఉన్న సూటును ధరించి దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

సెంటిమెంట్ ఇక్కడ... అభివృద్ధి అక్కడ

- బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదు
- ఎమ్మెల్యే వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ చార్జి షీట్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సతీష్ అధికారంలోకి రావడానికి హుస్నాబాద్‌ను సెంటిమెంట్ కోసం వాడుకుంటున్నారని, అభివృద్ధి మాత్రం సిద్దిపేట, గజ్వేల్‌కు పరిమితమైందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. శుక్ర వారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలనా వైఫల్యాలపై చార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థత ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలనలో హుస్నాబాద్ నియోజక వర్గం అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. నియోజకవర్గంలో పేద వాళ్లకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టివ్వలేదని, గౌరవెల్లి, గండి పల్లి ప్రాజెక్టులు పూర్తి చేయక పోగా, భూ నిర్వాసితులను ఆడా మగా అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి, అర్ధ రాత్రి లాఠీ చార్జీలు చేసి, అరెస్ట్ చేసి చేతులకు బేడీలు వేసిన ఘనత సతీష్ కుమార్‌దేనన్నారు. వ్యవసాయాధారితమైన ఈ ప్రాంతం లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. వ్యవసాయ గిడ్డంగుల సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయలేదన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజన సంక్షేమ కోసం ఎమ్మెల్యే కృషి చేయలేదన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం విషయంలో హుస్నాబాద్ వెనుక బడిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగి పోయి ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా కాంగ్రెస్ పార్టీకి , తనకు అనూహ్య స్పందన లభిస్తోందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలపై మాట్లాడితే వ్యక్తిగతంగా తీస్కుంటున్నారని, ఎమ్మెల్యే సమర్థుడు అయితే ఎందుకు హుస్నాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేక పోతున్నారో బదులివ్వాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, వారి ఉద్దేశం వేములవాడ, సిరిసిల్ల, మాన కొండూరు నియోజక వర్గాల్లో పరిస్థితులు చూస్తే అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యేకు నిజంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రేమ ఉంటే, ఇంకా తన ఓటు హక్కును హుజురాబాద్ నియోజకవర్గ నుంచి ఎందుకు ఇక్కడికి మార్చుకోలేదన్నారు. గౌర వెల్లి ప్రాజెక్టు దగ్గర కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానన్న కేసీఆర్, ఎందుకు ప్రాజెక్టు పూర్తి చేయలేక పోయారనే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వైఫల్యాలపై, ప్రజలకు అవగాహన కల్పించటం కోసమే చార్జి షీట్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిసెట్టి శివయ్య, అధ్యక్షుడు బంక చందు, చిత్తారి రవీందర్, వెన్న రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అబ్జర్వర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా అన్నారు. శుక్రవారం గజ్వేల్ పరిధిలోని ఎన్నికల ఏర్పాట్లు క్రిటికల్ ఏరియాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ఐఓసీ బిల్డింగ్‌లో ఉన్న స్ట్రాంగ్ రూమ్, ఆర్‌ఓ ఆఫీసును, గజ్వేల్ పట్టణం మహతి విద్యాలయంలో ఉన్న క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించామన్నారు. అదేవిధంగా బేగంపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్టును స్థానిక ఏసిపి గజ్వేల్ పోలీస్ నోడల్ అధికారియం. రమేష్‌తో కలిసి సందర్శించామన్నారు. ఐఓసీ స్ట్రాంగ్ రూమ్ భద్రత గురించి, మహతి విద్యాలయంలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావ రణంలో ఎన్నికలు నిర్వహించుకో వాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే 8712667306కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ జాన్ రెడ్డి, బేగంపేట ఎస్సై అరుణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్ గడ్డపై నీలి జెండా ఎగరడం ఖాయం

- పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారు
- బీఎస్పీ అభ్యర్థి కూతడి నర్సింలు





నవ తెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని సంబ్బండ వర్గాల ప్రజలు కార్యకర్తలు దీవించి ఓటు వేసి బిఎస్పీ పార్టీని గెలిపిస్తారని, నర్సాపూర్ గడ్డపై నీలి జెండా ఎగరవేయడం ఖాయమని బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి కూతడి నర్సింలు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో బీఎస్పీ అభ్యర్థిగా కూతడి నర్సింలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు వచ్చి నర్సాపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారి ప్రాంతంగా మార్చారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అవినీతి రాష్ట్రంగా తయారు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సామాజిక వర్గానికి ఒక నాయకుడు కావాలనే ఉద్దేశంతో బిఎస్పి అధినేత్రి మాయావతి, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డపై నీలి జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంత కుమార్, రవి గౌడ్, బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఆఖరి రోజు 16 నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చివరిరోజైన శుక్రవారం దుబ్బాక అసెంబ్లీ స్థానానికి 16 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నల్ల వెంకటరెడ్డి తెలిపారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మాధవనేని రఘునందన్ రావు (బొప్పాపూర్) - బీజేపీ, ఆది వేణుగోపాల్ (దౌల్తాబాద్)- యుగ తులసి పార్టీ, ఎల్లా శ్రీనివాస్ రెడ్డి (కొండంరాజుపల్లి, నంగునూరు మండలం)- భారత చైతన్య యువజన పార్టీ, పెద్ద లింగన్నగారి ప్రసాద్ (లింగుపల్లి) - స్వతంత్ర అభ్యర్థి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి (తుక్కాపూర్) - కాంగ్రెస్, వడ్ల మాధవాచారి (భూంపల్లి) - బ్లూ ఇండియా పార్టీ , కొత్త ప్రభాకర్ రెడ్డి (పోతారం)-భారత రాష్ట్ర సమితి - 2 సెట్లు, వేముల వెంకట ప్రసన్న (అప్పనపల్లి) - ధర్మ సమాజ్ పార్టీ, ఎరుకుల స్వామి (గంభీర్ పూర్)-స్వతంత్ర అభ్యర్థి, ముచ్చపతి బయులు (మునిగడప, జగదేవ్‌పూర్ మండల్) - అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ, మహమ్మద్ ఉమర్(ఇందుప్రియాల్) - స్వతంత్ర అభ్యర్థి - 2 సెట్లు, మాధవరెడ్డిగారి హనుమంత రెడ్డి(కాన్గల్) - స్వతంత్ర అభ్యర్థి,సలకం రేణుక (పోతారం) - స్వతంత్ర అభ్యర్థి,చెరుకు విజయలక్ష్మి (తుక్కాపూర్)- కాంగ్రెస్ తరపున నామినేషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. నామినేషన్లు ప్రారంభమైన నాటి నుంచి చివరి రోజు వరకు 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.


చివరి రోజు 11 నామినేషన్లు

నవతెలంగాణ-నర్సాపూర్: నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి చివరి రోజు శుక్రవారం 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి మురళీధర్ యాదవ్ (బీజేపీ), రాజిరెడ్డి (కాంగ్రె స్), నర్సింలు (బీఎస్పీ), వాకిటి సునితారెడ్డి (బీఆర్ఎస్), పిట్ల నవీన్ కుమార్ (యు తులసి పార్టీ), గాలి అనిల్ కుమార్ (ఇండిపెండెంట్), మాధవి (ఇండిపెండెంట్), పిల్లుట్ల లక్ష్మి (ఇండిపెండెంట్), గౌరీ గారి ఆగమయ్య (భారతీయ చైతన్య యువజన పార్టీ), లకావత్ రమేష్ నాయక్ (ఇండిపెండెంట్), బీడమట్ల లక్ష్మిలు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు తెలిపారు .

సూచిక బోర్డులను తొలగించినా పట్టించుకోని సంబంధిత అధికారులు

- ఫారెస్ట్ భూమి కబ్జా







నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రమైన కొండపాకలో గల సర్వే నంబర్ 310 లోని అటవీ భూమిని యదేచ్చగా కబ్జా చేసినా పట్టించుకునే నాధుడే లేరు గ్రామ పరిధిలోని రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న ఈ భూమిని కొందరు వ్యక్తులు దర్జాగా కబ్జా చేసి చదును చేస్తున్నారు అటవీశాఖ ఆధీనంలో ఉన్న ఈ భూమిలో గతంలో నీలగిరి చెట్లు ఉండేవి. ఫారెస్ట్ అధికారులు చెట్లు తొలగించిన తర్వాత కొందరు వ్యక్తులు ఈ భూమి తమదేనంటూ ఫారెస్ట్ భూమిలో పాతిన సూచిక బోర్డులను తొలగించి కబ్జా చేశారు. కోట్లాది రూపాయల విలువచేసే ఈ భూమి ని కబ్జా చేసినా అటవీ శాఖ అధికారులు చూసీ చూడ నట్లు ఉండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవతీసు కొని భూమిని స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆత్మ గౌరవం పక్షానే నిలబడుతా

- పార్టీలు మోసం చేశాయి.. కానీ ప్రజలు కాదు
- నీలం మధు ముదిరాజ్
- బీఎస్పీ తరఫున నామినేషన్





నవతెలంగాణ-పటాన్‌చెరు

తనను పార్టీలు నమ్మించి మోసం చేశాయి గానీ.. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు మాత్రం తన పక్షానే ఉన్నారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తనకున్న ప్రజల మద్దతు చూసి ప్రత్యర్థుల గుండెల్లో గుబులు మొదలైందన్నారు. బీఎస్పీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం అట్టహాసంగా నీలం మధు ముదిరాజ్ నామినేషన్ వేశారు. అంతకుముందు తనకు మద్దతుగా తరలివచ్చిన అభిమానులు, అనుచరులు కార్యకర్తలతో చిట్కుల్‌లోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు తమ ఆత్మగౌరవ పోరాటాన్ని అవహేళన చేసేలా ప్రవర్తించాయని విమర్శించారు. సబ్బండ వర్గాల జాతి ప్రయోజనాల ఆత్మ గౌరవమే లక్ష్యంగా తాను ఎమ్మెల్యే బరిలో ఉండాలని నిర్ణయించుకున్నానన్నారు. పోరాటాన్ని హేళన చేసిన పార్టీలకు ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమ పోరాటాన్ని గుర్తించిన బీఎస్పీ పార్టీ రాజకీయ క్షేత్రంలో అండగా నిలబడతానని ముందుకు వచ్చిందన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలపాలని కార్యకర్తలను కోరారు. అయితే కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో తమ అభిప్రాయం తెలుపడంతో బీఎస్పీ తరపున పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. అనంతరం భారీ ర్యాలీతో చిట్కుల్లోని మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి పటాన్‌చెరు వరకు పాదయాత్రగా బయలుదేరి బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కష్ట కాలంలో అండగా నిలబడ్డ బీఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ కోసం స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలలో ఈనెల 18న సీఎం కేసీఆర్ సభ జరగనుండగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన ఉన్న స్థలాన్ని ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాటు, వాహనాల కోసం పార్కింగ్ స్థలం తదితర సౌకర్యాల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులు, నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ఎం. నాగేశ్వరరావు, యూత్ నాలుగు మండలాల ఇంచార్జ్ శివగారి అంజయ్య, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ చింతల పరుశరాములు, యూత్ పట్టణ అధ్యక్షుడు యాట బిక్షపతి పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో హెల్త్ ఇన్ఫర్మేటిక్స్ కీలక భూమిక



నవతెలంగాణ-పటాన్‌చెరు: ఆరోగ్య సంరక్షణలో హెల్త్ ఇన్ఫర్మేటిక్స్ కీలక భూమిక పోషించడంతో పాటు వివిధ కెరీర్ అవకాశాలను కూడా కల్పిస్తోందని అమెరికాలోని ఇండియా నా విశ్వవిద్యాలయం ఎమెరిటస్ ప్రొఫెసర్, ప్రఖ్యాత నిపుణుడు డాక్టర్ మాథ్యూ పాలకల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంతో కలిసి స్కూల్ ఆఫ్ ఫార్మసీ నిర్వహించిన కార్యక్రమంలో 'హెల్త్ ఇన్ఫర్మే టిక్స్' పై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆరోగ్య సంరక్షణలో బయోఇన్ఫ ర్మేటిక్స్ కీలక పాత్రను ఆయన నొక్కి చెబుతూ, దానిపై లోతైన అవగాహనను కల్పించారు. అలాగే ఆ రంగంలో వివిధ కెరీర్ అవకాశాలను ప్రస్తావిం చడంతో పాటు, ఈ ఆశాజనక రంగాన్ని అన్వేషిం చేలా విద్యార్థులను ప్రేరేపించి, వారి భవిష్యత్తువిద్యా ప్రయత్నాల గురించి నిర్ణయాలు తీసుకు నేలా చేశారు. ఇటువంటి కార్యక్రమ నిర్వహణద్వారా విద్యార్థుల లో అభ్యాసం, అన్వేషణ, ఆవిష్కరణల సంస్కృతిని గీతం పెంపొందిస్తోంది. సీఎస్ ఈ, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్న. డాక్టర్ సీహెచ్.పవన్ కుమార్, డాక్టర్ దుర్గాప్రసాద్‌లు సమన్వయనం చేశారు.

కారు.. ప్రచార హోరు...



నవతెలంగాణ-చిన్నకోదూరు

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా ఎక్కువ మెజారిటీతో సిద్దిపేట శాసనసభ అభ్యర్థి హరీశ్ రావును గెలిపించాలని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు కోరారు. గత మెజారిటీ మించి ఓట్లు వేయించాలని చిన్నకోడూరు మండల పరిధిలోని అనంతసాగర్ శివారులోని సరస్వతి దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎంపిపి కూర మా ణిక్యరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం అనంతసాగర్ లోని డా. అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభిం చారు. అనంతసాగర్, చెర్లంకిరెడ్డి పల్లి గ్రామాలలో శక్రవారం ప్రచా రం చేశారు.

కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని పూజలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో గల మహంకాళి దేవాలయంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిచి సీఎం కావాలని, వచ్చే ఎన్నికల్లో ప్రజా అభివృద్ధి కోసం పరితపించే నాయకులను ఎన్నుకునేలా రాష్ట్ర ప్రజలను సంసిద్ధులను చేయాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి రెడ్డి, రాంరెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్ రెడ్డి, బాల్ నర్సయ్య గౌడ్, మహిళలు, తదితరులున్నారు.

ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అసెంబ్లీ సాధారణ ఎన్నికల దష్ట్యా జహీరాబాద్, సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే.. తన దష్టికి తీసుకు రావాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పవన్ కుమార్ ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉంటే.. 87121 92115లో ఫిర్యాదు / సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుంచి 11:00 గంటల మధ్య ఒడిఎఫ్‌లోని యమునా గెస్ట్ హౌస్‌లో తనను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అబద్దాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు

- మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

అబద్దాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రి సమక్షంలో కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ ముషీనము శ్రీనివాస్ (మాంగోలు), కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ఎస్‌యుఐ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు శ్రావణ్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంటి పిల్ల కన్న తల్లి చేతుల్లో ఎంత క్షేమంగా ఉంటుందో కేసీఆర్ చేతుల్లో తెలంగాణ అంత సురక్షితంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ, అధికారం మీద యావ ఎక్కువ అని అన్నారు. అబద్దాల తో అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ ఎమ్మెల్సీ రగోత్తం రెడ్డి, మాణిక్య రెడ్డి, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురు చేరిక



నవతెలంగాణ-కొండపాక: కొండపాక మండలం గిరాయిపల్లి, కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామాలకు చెందిన పలువురు మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగోల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముష్ణం శ్రీనివాస్ గౌడ్, గిరాయపల్లి గ్రామానికి చెందిన బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ ముక్కెర రమేష్‌లతో పాటు పలువురు పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి కోఆర్డినేటర్ దుర్గయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్, మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

దుబ్బాకలో చెరుకు ముత్యం రెడ్డి హ్యాట్రిక్



నవతెలంగాణ-దుబ్బాక: ఉమ్మడి మెదక్ జిల్లాలో దొమ్మాట నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకు ముత్యంరెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు. చెరుకు ముత్యంరెడ్డి 1989, 1994 ,1999లో వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడి హయాంలో చెరుకు ముత్యంరెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. 2009లో కాంగ్రెస్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ ,రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గాను ముత్యంరెడ్డి పనిచేశారు.

ప్రాణం ఉన్నంతవరకు జిల్లా ప్రజల కోసం పనిచేస్తా

- ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వరకు భారీ ర్యాలీ
- మల్కాజిగిరిఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నా ఒంట్లో ప్రాణం ఉన్నంతవరకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల కోసం వారి సమస్యలపై పోరాటం చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఓసి బిల్డింగ్ పక్కన గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మీకు మీరు న్యాయం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తూముకుంట నర్సారెడ్డిని గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. పదేళ్ల క్రితం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని, దానివల్ల ఎవరు బాగుపడ్డారని సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావులకు సవాల్ విసిరారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటిస్తే మామా అల్లుడు కలిసి గజ్వేల్, మెదక్, దుబ్బాక, నాశనం పట్టించారని మండిపడ్డారు. మంత్రి హరీశ్ రావు గజ్వేల్ మండలంలోని కల్గుర్ గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ ఇండ్లు కూల్చారే తప్ప ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టించలేదన్నారు. గ్రామస్తులను రోడ్డుపాలు చేసి వారిని మరింత కష్టాల్లోకి నెట్టారన్నారు. మల్కాజ్ గిరిలో తనపై కుట్రలు చేస్తూ, తరరె దెబ్బతీసేందుకు అత్యుత్సాహం చూపిస్తున్నారన్నారు. ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,నాయకులు నాయిని యాదగిరి, లక్ష్మారెడ్డి , ఏక్బాల్, సర్దార్ ఖాన్, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్ల దశమంత రెడ్డి విజయం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు: జనగామ బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి విజయం ఖాయమని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్. బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. జనగామ బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలం నుంచి వందలాది మంది కార్యకర్తలతో కలిసి జనగామకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. స్థానికేతరుడు అయిన పల్ల రాజేశ్వర్ రెడ్డిని విశ్వసించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జ్ అంకుగారి శశిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఉదయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలోపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని సింగరాయ ప్రాజెక్ట్‌లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంగునూరి మండల కేంద్రానికి చెందిన సుంచనకోట యాదగిరి తల్లి సంవత్సరం క్రితం మృతి చెందగా ప్రాజెక్ట్‌లో స్నానం ఆచరించేందుకు అతని భార్య, ఇద్దరు పిల్లలతో వచ్చారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో మునిగి పోయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు.

వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలో వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని నాయి బ్రాహ్మణుల అధ్యక్షుడు పయ్యావుల యాదగిరి ఆధ్వర్యంలో ధన్వంతరి చిత్రపటానికి నాయి బ్రాహ్మణులు పూలమాలలు వేశారు. పూర్వకాలంలో ఆయుర్వేదం ద్వారా వైద్య వృత్తిని కనుగొన్న ఘనత ధన్వంతరిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు నర్సింలు, శ్రీనివాస్, తిరుపతి, ఆంజనేయులు, శ్రీకాంత్, నరేందర్, శివ కుమార్, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

60 వేల మెజార్టీతో బీఆర్ఎస్ విజయం ఖాయం



నవతెలంగాణ-దుబ్బాక

జరగబోయే ఎన్నికల్లో 60 వేల మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాకలో గులాబీ జెండా ఎగరవేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి చెప్పారు. దుబ్బాకలో బీఆర్ఎస్‌కు గ్రామ గ్రామాన బలమైన క్యాడర్ ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఉనికే లేదని, సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయని మండిపడ్డారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు, పలువురున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, సీపీఐ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో బీఅర్ఎస్, సీపీఐ నాయకులు పెద్ద సంఖ్యలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీర్జాపూర్ సర్పంచ్ భర్త మహేందర్‌తో పాటు మాజీ ఉపసర్పంచ్ తరాల కనకయ్య, ముఖ్య నాయకులు బండి వెంకట్ రెడ్డి, పక్కన్నపేట మండలంలోని రేగొండ బీఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కైత రాజిరెడ్డి, సీపీఐ నుంచి మూల వెంకటరెడ్డి, బొడిగే మల్లేష్, మల్చెరువు తండా ఉప సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బానోతు మున్నా నాయక్‌తో పాటు పలువురు కాంగెగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పోన్నం ప్రభాకర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ కెడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, వెన్న రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ అన్నతోనే అభివృద్ధి

- సుడా చైర్మన్, ఎంపీపీ స్థానిక ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్ధిపేట నియోజకవర్గం అభివృద్ధి సాధించడంలో మంత్రి హరీష్ రావు పాత్ర నూటికి నూరు శాతం ఉందని, అభివృద్ధి కావాలంటే హరీష్ అన్నకే ఓటు వేయాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి కోరారు. సిద్దిపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్ రావు కు మద్దతుగా శుక్రవారం సిద్ధిపేట అర్బన్ మండలం, మందపల్లి, ఎల్లుపల్లి, మిట్టపల్లి గ్రామాలలో సుడా చైర్మన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలు అప్పుడప్పుడు వచ్చే చుట్టము చూపు పార్టీలన్నారు. సిద్ధిపేట నియోజకవర్గంలో హరీష్ రావుకు వ్యతిరేకంగా పోటీ చేయాలంటేనే భయపడుతున్నారన్నారు. ప్రచారంలో భాగంగా కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. ఎల్లుపల్లి గ్రామంలో సర్పంచ్ జయశ్రీ రమేష్ ఆధ్వర్యంలో ఆయా కుల సంఘాలకు చెందిన పెద్దలు హరీష్ రావు కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసిన పత్రాలను సుడా చైర్మన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి, మందపల్లి సర్పంచ్ కొమ్ము రాజయ్య, మిట్టపల్లి సర్పంచ్ వంగ లక్ష్మి, ఎల్లుపల్లి సర్పంచ్ జయశ్రీ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎద్దు యాదగిరి, వైస్ ఎంపీపీ ఎల్లం , పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు ఫయాజ్, ఐరేని రమేష్, సిద్ధిపేట అర్బన్ రూరల్ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అసెంబ్లీకి 127 మంది అభ్యర్థుల నామినేషన్

- 154 నామినేషన్ పత్రాలు
- బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్
- కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
- బీజేపీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్

ఈ నెల 30న జరిగే సాధారణ శాసనసభ ఎన్నికలకు గజ్వేల్ అసెంబ్లీకి శుక్రవారం వరకు 127 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 154 నామినేషన్ సెట్‌లు వేశారు. ఈనెల 9న ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేషన్ దాఖలు చేయగా ఈనెల 7న ఈటెల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి రెండు నామినేషన్ దాఖలు చేయగా 8న ఒక సెట్టు, శుక్రవారం మరో సెట్‌ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి నర్సారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగా ధరణి వెబ్సైట్ ద్వారా నష్టపోయిన హైదరాబాద్ కు చెందిన 76 మంది నామినేషన్ దాఖలు చేశారు. మరికొందరు మల్లన్న సాగర్ నిర్వాసితులు కూడా నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేయాలని ఇంకొందరు నామినేషన్ దాఖలు చేసుకున్నారు. ఇందులో ఎంతమంది స్క్రూటీని, నామినేషన్ విత్ డ్రా చేసుకుంటారో చూడాలి మరి. నామినేషన్ వేసుకున్న వారిపై వివిధ పార్టీల నుంచి ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తుంది. మరికొందరు రాజీ కుదురుచుకున్నందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ముత్యం రెడ్డి హాయాంలోనే అభివృద్ధి

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి హయాంలో దుబ్బాక నియోజకవర్గంలో 110 మహిళా బిల్డింగులు ,16 ఇంటర్ కాలేజీలు, కూడవెల్లి వాగుపై 28 చెక్ డ్యాములు, మండలానికో మార్కెట్ యార్డులు,ఊరూరా రోడ్లు నిర్మించారని కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నామినేషన్ వేసిన అనంతరం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం నుంచి పురవీధుల గుండా కాంగ్రెస్ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. దుబ్బాక ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు నాలుగున్నర నెలలుగా దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా 150 గ్రామాల్లో 'దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర" పేరిట పాదయాత్ర నిర్వహించానన్నారు. ప్రజలే తన ప్రజలే తన నాయకులని ,దుబ్బాక ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలంగాణలో పాలు సైతం దొరకట్లేదని 24 గంటలు మద్యం దొరుకుతుందని ఎద్దేవా చేశారు.ఉద్యోగాలు రాక యువతరం మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడబిడ్డల ఉసురు తీస్తున్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. దుబ్బాక నియోజకవర్గానికి చెరుకు ముత్యంరెడ్డి 20ఏళ్లుగా సేవలందించారన్నారు. కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి గౌడ్,అనంతుల శ్రీనివాస్,కొంగరి రవి,నర్మేట ఏసురెడ్డి,బాస మధు,ఆకుల భరత్, మంద శ్రీనివాస్,ఇస్తారీగల్ల మల్లేష్, నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- జిల్లాలో 203 నామినేషన్ లు

నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల పర్వంలో నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. ఈనెల 3 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ అదివారం మినహాయించి మిగితా వారం రోజుల పాటు రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. జిల్లాలోని సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాలలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు, గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు సైతం చాలా మంది నామినేషన్లు దాఖాలు చేశారు. జిల్లాలో బిఅర్ఎస్ నుంచి ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కెసిఆర్, హరీశ్ రావు, సతీష్‌లు తిరిగి నామినేషన్ దాఖాలు చేయగా, దుబ్బాక నుంచి సిటింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు నామినేషన్ దాఖాలు చేశారు. గజ్వేల్ బిఆర్ఎఎస్ అభ్యర్థిగా సిఎం కెసిఆర్, బిజెపి నుంచి ఈటెల రాజేందర్, కాంగ్రెస్ నుంచి నర్సారెడ్డి, బిఎస్పి జక్కని సంజయ్ నామినేషన్లు దాఖాలు చేయగా, మరి కొందరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖాలు చేశారు. సిద్ధిపేట నుంచి మంత్రి హరీశ్ రావు బిఅర్ఎస్ అభ్యర్థిగా, కాంగ్రెస్ నుంచి పూజల హరికృష్ణ, బీజేపీ నుంచి దూది శ్రీకాంత్రెడ్డి, బిఎస్పి నుంచి చక్రధర్ గౌడ్‌లు నామినేషన్లు దాఖాలు చేయగా, పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. దుబ్బాకలో బిఅర్ఎస్ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్ రెడ్డి, బిజెపి నుంచి రఘునందన్ రావు, కాంగ్రెస్ నుంచి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, బిఎస్పి నుంచి మల్లేశంలు నామినేషన్లు దాఖాలు చేయగా, పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. హుస్నాబాద్ నుంచి బిఅర్ఎస్ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ నుంచి పొన్నం ప్రభాకర్, బిజెపి నుంచి బొమ్మ శ్రీరాం చక్రవర్తి, బిఎస్పి నుంచి శ్రీనివాస్ నామినేషన్లు దాఖాలు చేశారు.

జిల్లాలో 203 నామినేషన్లు దాఖాఖలు.

జిల్లా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు ఇతర గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు మెత్తం 203 మంది నామినేషన్లు దాఖలు చేశారు. దుబ్బాకలో 22 మంది, సిద్ధిపేటలో 39 మంది గజ్వేల్ లో 105, హుస్నాబాద్ లో 37 మంది నామినేషన్లు దాఖాలు చేశారు. ఇందులో ఎంత మంది బరిలో నిలుస్తారో 15వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

సృజనకు వేదిక బాలల సైన్స్ కాంగ్రెస్

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

విద్యార్థుల సృజనకు వేదిక బాలల సైన్స్ కాంగ్రెస్ అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి అన్నారు. 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశం స్థానిక టిటిసి బిల్డింగ్‌లో శుక్రవారం జరిగింది. ఈ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో 85 పాఠశాలల నుంచి 85 ప్రాజెక్టులు రూపొందించారు. బాల శాస్త్రవేత్తలు తాము రూపొందించిన, తయారు చేసిన ప్రాజెక్టులను పండగ వాతావరణంలో ఉత్సాహంగా జూరీ మెంబర్స్ ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తలు మీ పర్యావరణ వ్యవస్థ గురించి తెలుసుకో, ఆరోగ్యం పోషణ, సంక్షేమం పెంపొందించటం, పర్యావరణ వ్యవస్థ,ఆరోగ్యం కోసం సామాజిక, సాంస్కృతిక పద్ధతులు, స్వీయ విశ్వాసం కోసం పర్యావరణ వ్యవస్థ ఆధారిత విధానం, పర్యావరణ వ్యవస్థ మరియు ఆరోగ్యం కోసం సాంకేతిక ఆవిష్కరణ మొదలగు ఉప అంశాలపైన బాల శాస్త్రవేత్తలు ప్రాజెక్టులు రూపొందించారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ కాంగ్రెస్ సమావేశంలో రాష్ట్రస్థాయికి ఆరు పాఠశాలల నుంచి ఆరు ప్రాజెక్టులు ఎంపికైనట్లు తెలిపారు. జెడ్ పి హెచ్ ఎస్ దామరకుంట విద్యార్థి అశ్వంత్, జెడ్ పి హెచ్ ఎస్ శనిగరం విద్యార్థి మనీ సృజన్ రెడ్డి, ఎస్ ఆర్ కె టెక్నో స్కూల్ విద్యార్థి సుఫియాన్, శ్రీ సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థి సాయి వర్షిత్, , జెడ్ పి హెచ్ ఎస్ బేగంపేట విద్యార్థి గీతిక, జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ చేర్యాల విద్యార్థిని రేఖ ఎంపికైనట్లు తెలిపారు. జూరీ మెంబర్స్‌గా అయోధ్య రెడ్డి, శైలజ, కృష్ణయ్య, మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, పరిశీలకులుగా అసోసియేట్ ప్రొఫెసర్ మధుసూదన్, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ సాదత్ అలీ, రిసోర్స్ పర్సన్లు నాగరాజు, రాజమౌళి , అనిల్ కుమార్, బాల శాస్త్రవేత్తలు మరియు భౌతిక శాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటవీ కళాశాలలో ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం



నవతెలంగాణ-ములుగు

ఈనెల 14న ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్-మీర్పేట సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి ఉచిత డయాబెటిస్, హిమోగ్లోబిన్ ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మారుతున్న జీవన విధానం వల్ల ఎదురవుతున్న సమస్యలు, డయాబెటిస్ వల్ల కలిగే అనర్థాలు, లక్షణాలను బట్టి ప్రాథమిక దశలోనే డయాబెటిస్‌ను ఎలా గుర్తించాలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, రక్తదానం ప్రాముఖ్యతపై విద్యార్థులు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్, సీఎం ఓఎస్డి, ప్రియాంక వర్గీస్ ఐఎఫ్ఎస్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.ఎన్.ఎస్.శ్రీనిధి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఫిజికల్ ట్రైనర్ నరేష్, లయన్స్ క్లబ్ 320 సి ప్రతినిధులు హరీష్ రెడ్డి, వి. కృష్ణ ప్రసాద్, సాధు ప్రసాద్, సత్యనారాయణ, సురేష్ బాబు, శ్రీదేవి, సురేష్ కుమార్, నాగన్న పాల్గొన్నారు.



నాలుగు నెలల ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధి హామీ నాలుగు నెలల బకాయిలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్న సాఫ్ట్వేర్ను కేంద్ర ప్రభుత్వం తమ చేతుల్లోకి తీసుకున్న తర్వాత ఉపాధి హామీ నిర్వీర్యంకు కుట్ర జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కలిసి నడుస్తున్నదన్నారు. పనిచేసిన పదిహేను రోజుల్లో డబ్బులు ఇవ్వాలని ఉపాధి హామీ చట్టం చెబుతుంటే.. నాలుగు నెలలైనా ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కూలీలందరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్, సదాశివపేట మండల అధ్యక్షులు ఎం. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోహీర్

జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమానికి మండలం నాయకులు భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో జెడ్పీటీసీ రాందాస్, మండలాధ్యక్షుడు రామలింగారెడ్డి, సీనియర్ నాయకులు హర్షత్, బిలాల్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ అనిల్ తదితరులున్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

- సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



వాహనదారులు, పాదచారులు ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ సిబ్బంది రక్షణార్థమై.. పొలరైస్డ్ సన్ గ్లాసెస్, బాడిఓన్ కెమెరాలను ఎస్పీ చేతుల మీదుగా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించడంలో ఈ పొలరైస్డ్ సన్‌గ్లాసెస్ ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. సిబ్బందిని ఎండావానల నుంచి రక్షిస్తూ, సూర్య కిరణాలు నేరుగా కండ్లపై పడినా ఈ సన్‌గ్లాసెస్‌తో చూపు క్లియర్‌గా ఉంటుందన్నారు. బాడి ఓన్ కామెరాలు ధరించి వాహనదారుల ఫోటోలు ఆటోమెటిక్ క్యాప్చర్ చేయడం, వీడియోలు రికార్డ్ చేయడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 60 మంది సిబ్బందికి పొలరైస్డ్ సన్ గ్లాసెస్, బాడిఓన్ కెమెంరాలను అందించామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియ మాలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా మైనంర్‌లకు వాహనాలను ఇస్తే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.పి. అశోక్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ రాజశేకర్ రెడ్డి, ఆర్ఎ స్సై మహేశ్వర్ రెడ్డి, సంగారెడ్డి, పటాన్‌చెర్వ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమం



నవతెలంగాణ-కొండాపూర్

పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని.. అలాగే బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమం అందుతుందని ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మండలంలోని తొగర్‌పల్లి, అలియాబాద్, గిర్మాపూర్, గారకుర్తి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గంగారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు వచ్చాయని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు రావాలంటే తెలంగాణ ప్రభుత్వమే రావాలన్నారు. పార్టీ మేనిఫెస్టోను ప్రతీ గడపకు కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు. రూ.400కు గ్యాస్, రూ.5000 పెన్షన్, రూ.16వేల రైతుబంధు గురించి అందరికీ వివరించాలని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, డాక్టర్ శ్రీహరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ పల్లె రాందాస్, సర్పంచ్ శివలీల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-మునిపల్లి



గతంలో తాను శాసనసభ్యుడిగా, మంత్రిగా ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించి ప్రస్తుతం మరోసారి అవకాశం ఇవ్వాలని మాజీమంత్రి, అందోల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బాబు మోహన్ విజ్ఞప్తి చేశారు. అంతారం గ్రామంలోని జీవన్ముక్త ఆలయంలో శుక్రవారం పూజలు చేసి.. ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన హయాంలో అందోల్ నియోజకవర్గం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అసెంబ్లీలో మాట్లాడి రెండు టీఎంసీల సాగునీరు నియోజకవర్గంలోని వందలాది ఎకరాలకు మళ్ళించి మూడు పంటలు పండించామన్నారు. కానీ ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. తాను తవ్విన చెరువులను అదే మట్టితో పూడ్చివేసి ప్లాట్లుగా మార్చి అమ్మి వేశారని ఆరోపించారు. మరొక నేత కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు కేటాయిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకున్నాడని పరోక్షంగా దామోదర్ రాజనర్సింహాను ఉద్దేశించి అన్నారు. స్థానికత పేరుతో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను గెలిపించి తప్పు చేశామని అనేకమంది నేడు బాధపడుతున్నారన్నారు.ని అందువల్ల నిబద్దతో పని చేసే నాయకుడికి పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నగేష్ గారు స్థానిక బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొండాపూర్

మండంలోని మల్లెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపి ంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పథకాలతో పాటు.. మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు ఎం.విటల్, జెడ్పిటిసి పద్మావతి పాండురంగం, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, మల్లెపల్లి ఎంపీటీసీ పల్లె రాందాస్, సర్పంచ్ శివ లీల జగదీశ్వర్, ఉప సర్పంచ్ రామప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : మండల పరిధిలోని హుసేల్లి, గణేష్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్ మండల ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే మాణిక్‌రావుకు మద్ద తుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేప ట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమానికి పాటు పడే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలో తీసుకోరావాలని కోరారు. నాయకులు భాస్కర్, ముంగి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, మల్లప్ప, హుసేల్లి వెంకట్ రెడ్డి, శోకత్ అలీ, నరసింహారెడ్డి, కార్యకర్తలు తదితరులున్నారు.

చివరిరోజు ఖేడ్‌లో 9 నామినేషన్లు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో నామినేషన్లకు చివరిరోజైన శుక్రవారం 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ నుండి భూపాల రెడ్డి, కాంగ్రెస్ నుంచి పట్లోళ్ల సంజీవరెడ్డి, డీఎస్పీ నుంచి అల్లావుద్దీన్, వైటీపీ నుంచి గోపాల్ రెడ్డి, బీజేపీ నంచి సంగప్ప, బీఆర్ఎస్‌పీ నుంచి నర్సింలు, ఇండిపెండెంట్‌లుగా పొన్నాల రుక్మిణి, విట్టల్, అశోక్‌లు నామినేషన్ వేశారు.



మహిపాల్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలి

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరుతూ.. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ బృందం మంగంపేటలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మూడోసారి మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రలజకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'చంటి' నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పుల్కల్

అందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంటి క్రాంతి కిరణ్ శుక్రవారం వేసిన నామినేషన్ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. పుల్కల్ ఉమ్మడి మండలం నుండి సుమారు 22 వేల మంది జోగిపేటకు బయల్దేరి వెళ్లారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు డప్పు వాయిద్యాలతో బాణాసంచాలు కాలుస్తూ.. ఆటా పాటతో నృత్యాలు చేస్తూ ప్రత్యేక వాహనాల్లో జోగిపేటకు బయల్దేరారు.



కాటా నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-గుమ్మడిదల

పటాన్చెరువు కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి ఆ పార్టీ గుమ్మడిదల మండల నాయకలుఉ భారీగా తరలివెళ్లారు. కాటా శ్రీనివాస్ గౌడ్‌కు టికెట్ రావడంలో చొరవచూపిన దామోదర్ రాజనర్సింహాతో పాటు జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్‌ను 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు.



నామినేషన్ కార్యక్రమానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం విధితమే. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని మెటల్‌కుంట, న్యాల్‌కల్, ముంగి, టేకుర్, బసంత్‌పూర్, రేజింతల్‌తోపాటు ఆయా గ్రామాల నాయకులు ప్రత్యేక వాహనాల్లో జహీరాబాద్‌కు వెళ్లారు. వెళ్లిన వారిలో కాంగ్రెస్ నాయకులు నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, మెటల్ కుంట తిరుపతి రెడ్డి, విలాస్ రెడ్డి, లక్ష్మణరావు, పి.మోహన్ రెడ్డి, అశోక్, మునిరోద్దీన్, శమెల్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో మొత్తంగా 48 నామినేషన్లు..

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి మొత్తంగా 48 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 30మంది అభ్యర్థులు మొత్తంగా 48 నామినేషన్ల పత్రాలను అందజేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.



దామోదర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాల బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సుమారు 60 మంది చౌటకూర్ మండల పరిధిలోని కోర్పోల్ గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి రాజనర్సింహ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని.. అంద ఏకే ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చౌటకూర్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్, శివంపేట సర్పంచ్ రాజిరెడ్డి, వెండికోల్ సర్పంచ్ పల్లవి జయరాం రెడ్డి, ఎంపీటీసీ కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వట్లేదు

నవతెలంగాణ-జహీరాబాద్



పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం హామీలు తప్పా.. అమలుకు నోచుకోకపోవడంతో నేడు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలను నిలదిస్తూ, ప్రచారానికి రానివ్వట్లేదని కాంగ్రెస్ జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి చంద్రశేఖర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తరపున శుక్రవారం జహీరాబాద్‌లో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీగా ఎన్నికల కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. తన నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రజలే అందుకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, కాంగ్రెస్ పేదల సంక్షేమం కోసం ఆలోచిస్తుందన్నారు. మంత్రి హరీశ్‌రావు ఇక్కడి ఎమ్మెల్యేను కీలుబొమ్మగా చేసి ఆడిస్తూ.. ఈ ప్రాంత నిధులన్నీ సిద్దిపేటకు తరలిస్తున్నాడని ఆరోపించారు. తాను గెలిస్తే హరీశ్‌రావును జహీరాబాద్‌లో అడుగు పెట్టకుండా చేస్తానన్నారు. అందుకు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే శివన్న, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు మునియప్పన్, పార్టీ మండలాల అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, హనుమంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ మక్సూద్, రామ్ లింగారెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగేండ్ల నుంచి స్కాలర్‌షిప్స్, ఫీజు రియం బర్స్‌మెంట్స్ రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులకు పంటలు చేతికొచ్చే వరకు డబ్బులు లేని పరిస్థితి ఉంటుందని.. స్కాలర్‌షిప్స్ సరైన సమయంలో విడుదల చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులను నానా అవస్థలు పెడుతూ.. నేడు ఎన్నికల్లో ఓటు వేయాలని అడగడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా యూనివర్సిటీల్లో ఫెలోషిప్ ఇవ్వకపో వడంతో.. చాలా యూ నివర్సిటీల్లో విద్యార్థులు ఉద్యమాలు చేశారని గు ర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో విద్యార్థులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాఘవేంద్ర, సందీప్,అరుణ్,హజార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ డకౌట్.. కాంగ్రెస్ రనౌట్ తథ్యం

కేసీఆర్ సెంచరీ ఖాయం

- సునీతారెడ్డి నామినేషన్ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-నర్సాపూర్

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనవుట్ కావడం తథ్యమని.. కేసీఆర్ సెంచరీ కొట్టడం ఖాయమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలో శుక్రవారం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ఈ నియోజకవర్గంలో 11 సార్లు గెలిపిస్తే.. చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 28 లక్షల మోటర్లు ఉన్న రైతులు కేసీఆర్‌కు తప్పా.. ఇతర పార్టీలకు ఓటు వేయరన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఉమ్మడి జిల్లాలో ఒక్కొక్క సీటు దక్కిందని.. ప్రస్తుత ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. కేసీఆర్‌తో ఉన్న అనుబంధంతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని.. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపిస్తే ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాబోయే ఎమ్మెల్యే సునీత రెడ్డిలు ఇద్దరు కలిసి నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. సునీతారెడ్డిని ఎమ్మెల్యే చేసే బాధ్యత మీరు తీసుకుంటే.. మదన్ రెడ్డిని ఎంపీ చేసే బాధ్యత తాను తీసుకుంటానని కార్యకర్తలకు సూచించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రజలతో భారీ ర్యాలీగా వెళ్లి.. మంత్రి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో సునీత రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ , జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

- ఫిల్టర్, ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల స్పెషల్ నజర్
- 7 లారీలు, 6 ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక మాఫీపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇసుక ఫిల్లరు, అక్రమ రవాణా స్థావరాలపై విస్తృతంగా దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 6లారీలు, 7 ట్రాక్టర్లను సీజ్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన ఆంజనేయులు గ్రామ శివారులో అక్రమంగా ఇసుక ఫిల్టర్ చేస్తున్నట్టు నమ్మదగిన సమాచారం రావడంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేపట్టారు. టీఎస్05 యూసీ7327, టీఎస్05 యూసీ2208, టీఎస్15 యూసీ9159, టీఎస్12యూసీ3903 అనే నెంబర్లు గల నాలుగు లారీల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట రేణుక ఎల్లమ్మ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే సంగారెడ్డిటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎలాంటి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న 2- లారీలు, 7- ట్రాక్టర్స్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని.. సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. మొత్తంగా 6 లారీలు, 7-ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక లాపాలు జరగటానికి వీల్లేదన్నారు. చట్టానికి ఎవరూ అతీతులుకారన్నారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల పనితీరును అభినందించారు.

అందోల్‌లో బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరు

- ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-జోగిపేట

ఎవరెన్ని కుట్రలు చేసినా.. అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్ముకున్నోళ్లు అధికారంలోకి వస్తే.. రాష్ట్రాన్నే అమ్ముకుంటారని ఎద్దేవా చేశారు. అందోల్‌లో కాంగ్రెస్ కనుమరుగు అయినట్టే అని అన్నారు. ఎమ్మెల్యేగా ఈ ఐదేండ్లలో అందోల్ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాను అని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మేనిఫెస్టో హామీలే మన భవిష్యత్‌కు భరోసా అన్నారు. కారుగుర్తుపై ఓటు గుద్దితే.. కాంగ్రెస్సోళ్ల గుండెలు అదరాలే అని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. అందోల్‌కు సీఎం కేసీఆర్ వస్తున్నారని, లక్ష మందితో సీఎం సభ నిర్వహించ బోతున్నామన్నారు. ఆందోళనలో మదిరాజు గర్జన నిర్వహించబోతున్నామన్నారు. నామినేషన్‌కు తరలి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, జోగిపేట మార్కెట్ చైర్మన్ సంజీవయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, చంటి రాహుల్ కిరణ్, రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ నాయకులు మారుతి సాగర్, జగన్మోహన్ రెడ్డి, నారాయణ, లింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డి అన్నారు. మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి శుక్రవారం ఖేడ్‌లో నామినేషన్ దాఖలు చేశారు. కాగా గత నెలరోజులుగా నారాయణఖేడ్ కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. దానికితోడు సురేష షెట్కార్‌కే అధిష్టానం ముందుగా టికెట్ కేటాయించడంతో.. సంజీవరెడ్డి వర్గం తీవ్ర అసహనానికి గురైంది. ఈ నేపథ్యంలో ఇండిపెండెంట్‌గా అయినా నామినేషన్ వేయాలని ఆ వర్గం కార్యకర్తలు సంజీవరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అధిష్టానం మరోసారి పునరాలోచించి సంజీవరెడ్డికి



ఫైనల్‌గా టికెట్ కేటాయించింది. దాంతో శుక్రవారం ఉదయం సురేష్ కుమార్ షెట్కార్ సంజీవరెడ్డిని పిలిచి.. 'నా టికెట్ నీకు ఇస్తున్నాను' అని ప్రకటించాడు. దాంతో సురేష్ షట్కార్, నగేష్ షట్కార్, సంజీవరెడ్డి, శేఖర్‌రెడ్డితో కలిసి వెళ్లి కలిసి సంజీవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.



ఎమ్మెల్యేగా నా గెలుపును ఆపలేరు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్
- అట్టహాసంగా నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం అశోక్ నగర్ లోని కాట శ్రీనివాస్ గౌడ్ ఇంటి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భారీ ర్యాలీగా వచ్చారు. పటాన్ చెరు పట్టణంలో కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీఫాంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామి నేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 9 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎల్లవేళలా అండగా ఉన్నామన్నారు. తనకు పార్టీ బీఫామ్ కొద్దిగా లేటుగా వచ్చినా, ఎల్లప్పుడూ తాను జనం మధ్యనే ఉన్న తనకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కచ్చితంగా పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



సునీతారెడ్డి గెలుపు కోసం పూజలు

నవతెలంగాణ-జిన్నారం

మాజీమంత్రి సునీత లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భాన్ని పురస్కరి చుకొని.. మండల కేంద్రమైన జిన్నారంలో మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వన దుర్గామాత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ.. సునీత లక్ష్మారెడ్డి లక్ష పైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయం అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్ ఆంజనేయులు, బాల్‌రాజ్, సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ తరఫున నామినేషన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు సీఎం కేసీఆర్ తరఫున గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి పద్మశాలి సంఘ అధ్యక్షులు తలకొక్కుల దుర్గాప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోల సద్గుణ రవీందర్ మాజీ ఎంపీపీ దేశిని చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో గులాబీ జెండా ఎగరవేస్తాం



నవతెలంగాణ-దుబ్బాక

త్వరలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో గులాబీ జెండాను ఎగరవేస్తామని దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ అన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో మంత్రి హరీష్ రావుతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవన్నారు. ప్రజల దీవెనలు కొత్త ప్రభాకర్ రెడ్డి పై మెండుగా ఉన్నాయన్నారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో బీజేపీ పార్టీ విస్తరణను అడ్డుకుందాం



నవతెలంగాణ-సిద్దిపేట

ఫాసిస్టు స్వభావంతో విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీ విస్తరణను రాష్ట్రంలో అడ్డుకుందామని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ బాలేశం, కో కన్వీనర్ సత్తయ్య లు జిల్లా ప్రజలను కోరారు. శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సహజ వనరులను కొల్ల గొడుతూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలన సాగిస్తున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగడదామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేయొద్దు

- మార్కెటింగ్ మేనేజర్ విద్యాసాగర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని మార్కెటింగ్ సెంటర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చేలా సూచనలు చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, డీఎం జి ప్రసాద్, సిసి అశోక్, వివో ఏ లక్ష్మి రమ పాల్గొన్నారు.

నేటి మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ వర్గీకరణ కు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 11న అనగా నేడు పరేడ్ గ్రౌండ్లో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగే మాదిగల ఉప కులాల విశ్వరూప మహా సభ ను పార్టీలు సంఘాలకు అతీతంగా సిద్దిపేట జిల్లా లోని మాదిగలు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఉద్యోగులు ఎస్సీ వర్గీకరణ కోసం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రా తి కృష్ణ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బని ఆంజనేయులు, సుధాకర్,రాజు,బాబు, పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ దాసరి ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దహన సంస్కారాల కోసం రూ. 10 వేలను అందజేశారు. అందరితో కలుపుగోలుగా ఉండే అంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని పలువురు పరామర్శించారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు రహీముద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా కోప్షన్స్ సభ్యులు రహీముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నరసింహారెడ్డి ,స్థానిక సర్పంచి యాదగిరి పాలకవర్గ సభ్యులు కెంసరాం నాగరాజు, వార్డు సభ్యులు నరేష్ గుప్తా, ఖలీలుద్దీన్, పవన్, అశోక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని గెలిపించుకుందాం

- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట: ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా మంత్రిని మనమందరం ఓటు వేసి గెలిపించుకుందామని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి హరీశ్ రావుకు మద్దతుగా శుక్రవారం 35, 36వ వార్డుల్లో గడపగడపకు కలియతిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ధోబీ గల్లీలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,కో-అప్షన్ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయములో హరీష్ రావుకు లక్షా యాభై వేల మెజారిటీ రావాలని ముడుపు కట్టినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయము చైర్మెన్ మంకాల నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మంత్రి సిద్దిపేట నియోజక వర్గానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గాదగోని సత్యం గౌడ్, చకిలం అమర్నాథ్, గరిపల్లి సువర్ణ, కాముని ప్రభాకర్ తమ్మిషెట్టి వీరేశం, కాసనగొట్టు రమణమ్మ, శాకం మధుసూధన్ రావు, కూర పద్మ మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయంలో....

హరీష్ రావుకు 1.50 లక్షల మెజార్టీ కోసం సిద్దిపేట ఎల్లమ్మ తల్లికి ముడుపు కట్టినట్లు సిద్దిపేట జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు గెలుపొందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ముడుపు కట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డమీది యాదగిరి గౌడ్, అన్నగోని నారాయణ గౌడ్, రామంచ మల్లేశం గౌడ్, మంచిల్ల శ్రీనివాస్ గౌడ్, గుర్రం బాలరాజు గౌడ్, పుల్లూరి సత్యం గౌడ్, గాదగోని రాజయ్య గౌడ్, పల్లె లింగం గౌడ్, ముంద్రాతి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తన్నీరు హరీష్ రావు పక్షాన శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి హరీష్ రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా అక్కెనపల్లి, ఆరెపల్లిలో ఇంటింటికి తిరిగారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కలలను నెరవేర్చిన మంత్రి హరీష్ రావుకే తమ ఓటు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచ్ వెంకటేశం, బద్దిపడగ కిష్టారెడ్డి, తిప్పని నాగేంద్రం, బెదురు తిరుపతి, ఆనగోని లింగం గౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లయ్య, సారయ్య రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, గోవిందారం రవి, సంగు పురేందర్, గుడికందుల పద్మ, మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నిన రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి అమరావతి, జడ్పీటిసి మల్లేశం,ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ రైతుబంధు సమితీ అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణ గౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు రవీందర్ రావు, వెంకట్ నర్సింహారెడ్డి, దయాకర్ రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, శివ కుమార్, నరేష్, మాధవరెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు


కోనాయిపల్లి ఆలయంలో శ్రీనివాస్ రెడ్డి పూజలు



నవతెలంగాణ-తొగుట

కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నంగునూరు మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుబ్బాకకు తరలి వెళ్లారు. ఆయన వెంట తల్లి విజయ లక్ష్మి, చెల్లెలు మమత, భార్య అర్పిత, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవ తెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ నాయకులు కనకయ్య, బుడిగే చంద్రయ్య, బుడిగ నరసింహులు, మాదగారి శ్రీకాంత్‌లు ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటే రు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణలో ప్రజా సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయన్నారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు .దేవేందర్ రెడ్డి, సర్పంచ్ బాలచందర్, తదితులున్నారు.

సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల మద్దతు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్‌కు అన్ని సామాజిక వర్గాలు, కుల సంఘాలు మద్దతిస్తున్నాయని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రైవేట్ రవాణా, టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులుముఖ్యమంత్రి కేసీఆర్ విజయానికి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రమాద బీమా టాక్సీ రవాణా రంగా డ్రైవర్లకు కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

మృతురాలి కుటుంబానికి సహాయం



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని శేర్ పల్లి గ్రామంలో దళిత మహిళ పుర సౌందర్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్వేత చంద్రశేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలను అందజేశారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయం కోసం శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు మోసపూరిత వాగ్దానాలతో పప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి తలారి మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.

ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. పద్మా దేవేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, నాయకులు సరాఫ్ యాదగిరి, బాజా చంద్రంల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. గ్రామాల అభివృద్ధి పద్మక్కతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సులోచన వెంకటస్వామిగౌడ్, మాధవ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మ దేవేందర్ రెడ్డి గెలవడం తథ్యం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.

బీజేపీ గెలిస్తే బీసీ ముఖ్యమంత్రి

మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య

నవతెలంగాణ-మర్కుక్ : బిజెపిని గెలిపిస్తే బిసిలే ముఖ్యమంత్రి అవుతారని,గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని బీజేపీ మర్కుక్ మండల ఇంచార్జి మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట, కర్కపట్ల, గ్రామంలో గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేదలని పట్టించుకోలేదని, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరేసి పేదల కోసం పనిచేస్తామన్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో నిజమైన పేదలకు ఒక్క డబల్ బెడ్ రూం ఇండ్లను ఎందుకు అందచేయలేదని ప్రశ్నించారు.9 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్, కార్డులు పెన్షన్లు అందచేయ లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కురుకు పోయిందని, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, నాయకులు మల్లేశం, కొమురయ్య, నర్సింలు, ప్రవీణ్ యాదగిరి, నాయకులు కార్యకర్తలు,తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండల పరిధిలోని ఖాత గ్రామానికి చెందిన దారం ప్రభాకర్ రెడ్డి గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబాన్ని రెడ్డి సంఘం తరుపున శుక్రవారం పరామర్శించి ఐదు వేల రూపాయలు అందజేశారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కత్తుల చంద్ర రెడ్డి,సర్పంచ్ చల్లా దశమంత రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవ తెలంగాణ-కొండపాక : కొండపాక మండలం జప్తి నాచారం నమ్మకపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మాములు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ దుర్గయ్య భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

నర్సారెడ్డి నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ కొండపాక

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ. నర్సారెడ్డి నామినేషన్ కు మద్దతుగా కొండపాక, కుకునూరు పల్లి మండలం నుంచి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.కుకునూర్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు లింగారావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు గజ్వేల్ కు తరిలారు.

అసరాతో భరోసా

నవతెలంగాణ-వర్గల్ : తెలంగాణ రాష్ట్రంలోని వయో వృద్ధులు,ఒంటరి మహిళలు, వికలాంగులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న అసరా భరోసాగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండల నాయకులు కాస జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లారెడ్డి పల్లి,అంబర్ పేట్ గ్రామాల్లో గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి కేసీఆర్ కు మద్దతుగా మండల కాస జనార్ధన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రఘునందన్ విజయం కోసం ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ -దుబ్బాక

బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు విజయం కోసం శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించినట్లు బీజేపీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి తెలిపారు.రఘునందన్ రావు వచ్చాకే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాడన్నారు.బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలోకి పలువురు చేరిక

నవ తెలంగాణ- దుబ్బాక

ఎమ్మెల్యే,బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ నుంచి పలువురు బీజేపీలోకి పలువురు చేరారు. దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు సౌడు కిష్టయ్య, జంగిటి వెంకట స్వామి పలువురు,పద్మశాలి గడ్డ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బీజేపీ లో చేరారు.బీజేపీ నాయకులు పారుపల్లి సత్యనారాయణ,పలువురు పాల్గొన్నారు.

చెల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ 2,3,4 వార్డుల్లో కౌన్సిలర్లు గోనెపల్లి దేవలక్ష్మి దేవలక్ష్మి, ఇల్లందుల శ్రీనివాస్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు అమ్మన మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.బీఆర్ఎస్ నియోజకవర్గ హార్డ్ వర్కర్ వందు,మహిళా నాయకురాలు అనురాధ,లలిత పలువురు పాల్గొన్నారు.

సిద్దిపేటలో బీఆర్ఎస్ వర్సెస్ బీఎస్పీ

బీఎస్పీ అభ్యర్థి చక్రధర్ గౌడ్

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అసెంబ్లీ ఎన్నికల పోటీ బీఆర్ఎస్ వర్సెస్ బీఎస్పీ మాత్రమేనని బీఎస్పీ అభ్యర్థి చక్రధర్ గౌడ్ అన్నారు. ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో హరీష్ రావును ఓడించి బీఎస్పీ ఖాతాలో వేస్తామన్నారు. మంత్రి హరీశ్ రావు భూ దందాలు, అక్రమాలు ఈ నెల 30తో ముగుస్తుందనీ, మా పోరాటం దొరల్లె మాత్రమేనని, దొరల కోటలను బద్దలు కొడతామన్నారు. తనకు, నీలం మధు కు అండగా నిలబడింది బీఎస్పీ అని అన్నారు. నిజమైన బహుజన వాదం కోసం కొట్లాడాలంటే బీఎస్పీ తోనే సాధ్యమని అన్నారు. నియంత అయిన మంత్రిని ఓడించడానికి యువత సిద్ధం కావాలని, తనపై ఎన్నో అభియోగాలు పెట్టి జైల్లో పెట్టారన్నారు. ఏనుగుల స్వైర విహారం ఎంతో చూస్తారన్నారు. బీజేపీ పార్టీ సిద్దిపేటలో ఎందుకు బలమైన అభ్యర్థిని పెట్టలేదని, 1200మంది శవాలపై ఎదిగిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. దాదావు 30వేల దొంగ ఓట్లను మంత్రి హరీష్ రావు సిద్దిపేటలో పెట్టించారని, దానిపై ఎలక్షన్ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. సిద్దిపేట లో బీఎస్పీ గెలిస్తే మీడియా సోదరులకు 100గజాల ఇంటి స్థలం అందిస్తామన్నారు. 24గంటలు అందుబాటులో ఉంటా, ఎప్పుడైనా నా ఇంటి తలుపు తట్టవచ్చన్నారు. సిద్దిపేట ఏసిపి సురేందర్ రెడ్డిని వెంటనే మార్చాలనీ, ఆయన ఎన్నికలలో దగ్గర ఉండి రిగ్గింగ్ చేయిస్తారని ఆరోపించారు. మంత్రి త్వరలోనే క్యాంప్ కార్యాలయం ఖాళీ చేస్తారని, అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



జనగామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ జనగామ అభ్యర్థి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మండలంలోని కిష్టంపేట, రాంసాగర్, గౌరాయపల్లి, మర్రిముచ్చాల,లెనిన్ నగర్,కొమురవెల్లి మండల కేంద్రం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము స్థానికులమని జనగామ లోనే నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత ఒక్క బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసే బాధ్యత తమదేనన్నారు. ఈ ప్రచారంలో ఎంపీపీ తలారి కీర్తనకిషన్,జడ్పీటీసీ సిద్దప్ప, ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లా రాజేశ్వర్ రెడ్డికి నిరసన సెగ

మండలంలోని రాంసాగర్ గ్రామంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి కి నిరసన సెగ తగిలింది గురువారం ప్రచారం లో భాగంగా దళితులకు మూడెకరాల భూమి,దళిత బంధు రాలేదని యువత ఫ్లెకార్డు లు ప్రదర్శించి గో బ్యాక్ పల్లా అని నినదిశారు. అక్కడే ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి దగ్గరికి వెళ్లి వారికి హామీ ఇవ్వడంతో నిరసన కాస్త సర్దుమణిగింది.

హరీష్ రావు అహంకార మాటలు మానుకో

బీజేపీ దుబ్బాక అభ్యర్థి రఘునందన్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట : దుబ్బాక నియోజక వర్గంలో పర్యటన సందర్భంగా మంత్రి హరీష్ రావు చేసిన కామెంట్స్‌పై బీజేపీ దుబ్బాక అభ్యర్థి రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. సిద్దిపేట బీజేపీ అభ్యర్థి దూది. శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...బీజేపీ నాయకులు ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఏం పని చేస్తారని మాట్లాడడం ఆహాకారదోరణికి నిదర్శనమన్నారు. మంత్రి హరీష్ రావు అహంకర మాటలు మానుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఇప్పటి బీఆర్ఎస్ నాటి టీఆర్ఎస్‌కు ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. 2 సీట్లతో మొదలైన బీజేపీ ప్రస్థానంలో 3వందల పై చిలుకు ఎంపీ సీట్లకు చేరుకుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలో 4 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బీజేపీ రెండు స్థానాలు, బీఆర్ఎస్ 1 స్థానానికి పరిమితమవుతుందని జోష్యం పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాడిన చరిత్ర తెలంగాణ ప్రజలది అన్నారు. అహంకార పూరిత మాటలను తెలంగాణ సమాజం క్షమించదని, గుణపాఠం తప్పదన్నారు. అంతకుముందు శ్రీకాంత్ రెడ్డి పట్టణంలో ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు.

బోనాలతో స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని ధర్మారం ,కొత్తపేట, పీర్లపల్లి, ఇటిక్యాల, లింగారెడ్డి పల్లి, బిజి వెంకటాపూర్, తిగుల్, రాంనగర్ గ్రామాల్లో సీఎం కేసీఆర్ తరుపున ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జగదేవపూర్ ఇంచార్జ్ రాధాకృష్ణ శర్మతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలందరూ అడుగడుగున ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ డబ్బులు దరువులతో బోనాలతో అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు చోటు లేదన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను అబద్ధపు మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ,ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనా రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి,మహిళ అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్, ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య,ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మల్లేష్,సర్పంచ్ లు యదవారెడ్డి, రాజు, వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, కనకలక్ష్మి చంద్రం, ఏ ఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,మండల నాయకులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, దుర్గారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎళ్ళల్, ఆయా గ్రామ ఎంపిటిసిలు సర్పంచ్ లు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సారు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి

హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సార్ గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల గ్రామంలో సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పందిళ్ల గ్రామ అభివృద్ధి కరపత్రాలతో పాటు టిఆర్ఎస్ మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందించారు. తెలంగాణ ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి పై ప్రజల వివరిస్తూ , సతీష్ కుమార్ గెలిస్తే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం ఇవ్వాలన్నారు.

ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందాం

ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే దుబ్బాక మరింత అభివృద్ధి చెందుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేపతకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. పేదవారికి గృహలక్ష్మి,దళిత బంధు ,పథకాలను ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ప్రజలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకొని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకునే విధంగా చూడాలన్నారు. మంత్రి హరీష్ రావు కృషితో దుబ్బాకను మరింత అభివృద్ధి చెందుకో చేయడానికి కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు వచ్చారన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

నామినేషన్ చిత్రాలు

